## గొర్రెల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘం లి.,

## రిజిష్టరు నెం.

1. సంఘము నెంబరు, పేరు.

చిరునామా

2. రిజిస్ట్రేషను అయిన తేది :

3. సంఘం పని ప్రారంభించిన తేది :

4. ఏయే సంఘములకు ఏయే తేదీలలో అనుబంధం చేయబడినది.

5. సంఘ వ్యావహారిక విస్తీర్ణము



## గొర్రెల పెంపకం దారుల ప్రాథమిక సహకార సంఘం లి.,

## రిజిష్టరు నెం.



(ఎక్కడైతే ఆంధ్రప్రదేశ్ అని ఉన్నదో అచట తెలంగాణ అని చదువగలరు)

1. సంఘము పేరు చిరునామా :

...................................... గొర్రెల పెంపకం దారుల సహకార సంఘము లిమిటెడ్ నెం.................... సహకార సంఘముగా 1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము క్రింద రిజిష్టరు చేయబడినది. దీని చిరునామా ..................................... గ్రామము ................పోస్టు ...................... మండలము................ జిల్లా ........................... అయియున్నది. దీని కార్యకలాపములు ....................... గ్రామ పంచాయితీకి లేదా రెవెన్యూ గ్రామమునకు పరిమితమై యుండవలెను. ఒక గ్రామ పంచాయితి లేదా ఒక రెవెన్యూ గ్రామమునకు ఒకే సంఘము ఉండవలెను.

ఈ బైలాలో "రిజిష్ట్రారు" అని వాడబడుచున్న పదమునకు అర్థము ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రిజిష్ట్రారు అని కాని, 1964వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 3వ సెక్షను క్రింద రిజిస్ట్రారు అధికారములను వహించు వ్యక్తిగా కాని పరిగణించవలెను.

1 ఎ. నిర్వచనములు : సందర్భాను సారముగా ప్రత్యేక అర్థము ధ్వనించని యెడల, ఈ బైలాకు సంబంధించి కొన్ని పదములకు అర్థము ఈ క్రింది విధముగా ఉంటుంది.

ఎ) బైలాస్ (....) అనగా తాత్కాలమునకు అమలులోనున్న రిజిష్టరు బైలాస్ అని అర్థము (నిబంధనావళి)

బి) కమిటీ : సొసైటి యొక్క పాలక వర్గానికి 'కమిటి' అనే పదం అన్వయిస్తుంది. ఏ పేరుతో పిలువబడినప్పటికీ, సొసైటీ కార్యకలాపములు నిర్వహణ బాధ్యతగల పాలక వర్గానికి "కమిటీ" అనే పదం వర్తిస్తుంది.

సి) సహకార సంవత్సరం : ఒక సంవత్సరం ఏప్రియల్ 1వ తేది నుండి ఆ తర్వాత సంవత్సరం మార్చి 31వ తేది వరకు గల 12 మాసముల కాలవ్యవధిని సహకార సంవత్సరం అంటారు.

డి) డివిడెంట్ : సొసైటీ యొక్క లాభమును బట్టి సభ్యులకు పంచబడిన లాభములోని వాటాను డివిడెంట్ అంటారు. సభ్యుల వాటాధనాన్ని బట్టి (Share Capital) లాభములో వాటా వుంటుంది.

ఇ) జనరల్ బాడీ : సొసైటీ యొక్క సభ్యులందరిని కలిపి జనరల్ బాడీ అనే పదం వర్తిస్తుంది.

ఎఫ్) జనరల్ మీటింగ్ : సొసైటీ సభ్యులందరితో కూడిన సమావేశం.

జి) ప్రభుత్వం : ప్రభుత్వం అనగా రాష్ట్ర ప్రభుత్వం అని అర్థం.

హెచ్) గ్రామపంచాయితీ : గ్రామ పంచాయితీ అనగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టము, 1994లోని సెక్షన్ 4 క్రింద వ్యవస్థీకరించబడిన గ్రామ పంచాయితీ అని అర్థము.

ఐ) సభ్యుడు : సభ్యుడు అనగా ఒక సొసైటీ సభ్యుడని అర్థము.

జె) నిర్దేశించబడిన (Prescribed) : నిర్దేశించబడిన అనగా ఈ చట్ట నిబంధనానుసారం నిర్దేశించబడిన అని అర్థము.

కె) రిబెటు (Renate) : సొసైటీలోని సభ్యులు సొసైటీతో జరిపిన వ్యాపార స్థాయిని బట్టి (Value of business) సొసైటీ లాభములలో సదరు సభ్యులకు పంచబడిన వాటాను 'రిబేటు' అంటారు.

ఎల్) రిజిస్ట్రార్ : సహకార సంఘముల చట్టము 1964లోని సెక్షన్ 3(1) క్రింద నియమించబడిన సహకార సంఘముల రిజిస్ట్రారు అని అర్థము. ఈ చట్టము క్రింద రిజిస్ట్రారుకు గల అధికారములను పూర్తిగా గాని లేక పాక్షికముగాగాని, ఎవరికైనా దాఖలు పరచినట్లయితే, ఆ వ్యక్తి కూడా సహకార సంఘముల రిజిస్ట్రారుగానే పరిగణించబడతాడు.

2. ఉద్దేశ్యములు :

సంఘ ఉద్యేశ్యములు సభ్యుల ఆర్థిక పరిస్థితులను ఈ క్రింది పద్ధతులలో మెరుగుపరచుటకై ఉద్దేశింపబడినవి.

1. గొర్రెల పెంపకములో క్రొత్త పద్ధతులను ప్రవేశపెట్టుట.
2. గొర్రెల పెంపకమునకు సంబంధించిన సమాచారములను వారి కందించుట.
3. వారి గొఱెర్ర మేతకు యేర్పాటు చేయుట.
4. వారికి కావలసిన గొర్రెలను కొనుటగాని, వారి దగ్గర ఉన్న వాటిని అమ్ముటకు సమిష్టిగా జరిపించుట.
5. విద్యాసహాయమును, ముఖ్యంగా గొర్రెల పెంపకమునకు సంబంధించిన విషయములపై అందజేయుట.
6. గొర్రెలను కొను నిమిత్తము సభ్యులకు ఆర్థిక సహాయము చేయుట.

7. సభ్యులను వారి సన్న జీవాలను ప్రమాదాలు, యితర నష్టాల బారి నుండి సంరక్షించుటకై భీమా మరియు యితర సంరక్షణ సేవలను అందించుట.

3. సభ్యుల పూచి :

సభ్యుల పూచి తాము చెల్లించిన వాటాధనమునకు నాలుగు రెట్లుండవలెను.

4. సంఘ మూల ధనము :

సంఘ మూలధనము ప్రస్తుతమునకు షేరు ఒక్కింటికి రూ. 50ల చొప్పున 1000 షేర్ల రూపములో రూ.50,000ల వరకు వుండవలెను. షేరు కేటాయించబడిన వెంటనే షేరు ధనమంతయు ఒకేసారి చెల్లించవలెను.

5. సభ్యత్వమునకు అర్హత :

18 సంవత్సరాలు పైబడి, మతిస్థిమితం కలిగి ఉండి, సంఘ వ్యాపారాన్ని వినియోగించుకునే లేదా నిర్వహించగల అర్హత కలిగి, సంఘ వ్యాపార విస్తీర్ణంలో నివసిస్తూ, ఒకటి లేక రెండు గొర్రెలనైనా కనిష్టంగా కలిగి ఉండి, గొర్రెల పెంపకం కులవృత్తిగా కలిగిన ఏ వ్యక్తి అయినా సంఘంలో సభ్యుడిగా చేరవచ్చు. అయితే యే వ్యక్తి సభ్యత్వము తనహక్కుగా అడగకూడదు.

ఈ క్రింది సందర్భములలో మాత్రమే సొసైటీ సభ్యులకు ఓటు హక్కువుంటుంది.

అ. నిర్దేశించబడిన విధముగా కనిష్ట షేర్ కాపిటల్ రూ.50/-లు రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ వారి ప్రొసేడింగ్ ఆర్.సి.నెం. 13444/2001/ఎల్2 తేది 04.08.2003 ప్రకారము కలిగియుండవలెను.

ఆ. ఎలెక్షన్ అథారిటి, ఎలెక్షన్ ప్రకటన చేసిన రోజుకు కనీసము వరుసగా 30 రోజుల ముందు, సంఘ సభ్యత్వము పొంది యుండవలెను.

ఇ. నిర్దేశించబడిన కాలములో సొసైటీకి ఏ విధముగాను బకాయి వుండరాదు.

5 ఎ. సభ్యత్వమునకు అనర్హత :

ఏ) సంఘముచేగాని, మరేయితర సంఘముచేగాని, సభ్యత్వము నుండి తొలగింపబడిన వ్యక్తి తిరిగి సభ్యుడుగా చేర్చుకొనుటకు, తొలగింపబడిన తేది నుండి సంవత్సరమువరకు అర్హుడు కాదు.

బి) దివాలా తీసినట్టుగా ప్రకటించమని దరఖాస్తు చేసిన వాడున్నూ, దివాలాకోరుగా నిర్ణయించబడిన వాడున్నూ, సభ్యునుగా చేర్చుకొనుటకు అర్హుడుకాడు. రాజకీయ నేరము కాక అవినీతి నేరమునకు శిక్షింపబడి, అట్టి నేరము రద్దుచేయబడక లేక క్షమింపబడక యున్నవాడు సభ్యత్వమునకు అర్హుడు కాడు. అయితే యీ అనర్హత, శిక్ష అనుభవించి మూడు సంవత్సరములు దాటిన యెడల వర్తించదు.

సి) 1. తనను దివాలా తీసినట్టు ప్రకటించమని దరఖాస్తు చేసిన వ్యక్తి, లేదా దివాలా తీసినట్టు ప్రకటించబడిన వాడు లేక

2. పై (బి) క్లాజులో పేర్కొనబడిన నేరమును దేనినైనా చేసిన వ్యక్తి సభ్యునిగా కొనసాగుటకు అర్హుడు కాదు.